www.vishalabharati.com
epaper:vishalabharati.com
మంగళవారం, హైదరాబాద్
17 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

హస్తం మా నేస్తం అంటున్నా కాలనీ సంక్షేమ సంఘాలు

3



## ఎన్నికల వేళ భారీగా పట్టుబడుతున్న బంగారం, నగదు

ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో అనునిత్యం ఎక్కడో చోట భారీగా బంగారం, నగదు పట్టుబడుతూనే ఉంది. తాజాగా మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో 16 కిలోల బంగారం,

3



## విద్యార్థి, నిరుద్యోగులారా గ్రామాలకు తరలిండి

ఆదివారం విడుదల చేసిన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో లో మళ్లీ విద్యార్థి, నిరుద్యోగులను, సకల తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా ఉంది కాబట్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని ఎఐఎస్ఎఫ్ ఓయూ

6



## ప్రతి గడపకు సంక్షేమం.. ప్రతి గ్రామంలో అభివృద్ధి

- ప్రతి గడపకు సంక్షేమం.. ప్రతి గ్రామంలో అభివృద్ధి
- సబ్బండ వర్గాల సంక్షేమం కోసం జిఎంఆర్ నవరత్నాలు
- పేదలు, రైతులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో

3









# బీఆర్ఎస్ కు నీలం మధు రాజీనామా

## కొత్తపల్లి నుంచి పాదయాత్ర ప్రారంభం

- స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా
- మీ ఇంటి బిడ్డగా ముందుకొస్తున్న
- ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించండి
- నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు-విశాలభారతి:**

నీలం మధు ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పారు..మంగళవారం గుమ్మడిదల మండలం కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాజీనామా ప్రకటించారు. రాజీనామా లేఖను బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు పంపించారు. పటాన్ చెరు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేశానని, కోట్ల రూపాయలను ఖర్చుపెట్టినా పార్టీ నా సేవలను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ పెట్టిన 22 సంవత్సరాల నుంచి పార్టీ కోసం ఒక సైనికుడి లాగా పనిచేస్తూ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేశానని ఆయన తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా పార్టీ అభ్యున్నతి కోసం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకొని వెళ్లానని చెప్పారు. ఓర్వలేని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తనపై అక్రమంగా కేసులు బనాయించడమే కాకుండా తనకు అన్ని విధాలా ఇబ్బంది పెట్టినట్టు ఆరోపించారు. తెలంగాణలో 65 లక్షల మంది జనాభా ఉన్న ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గంలో ఒక్కరికి కూడా టికెట్ ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ మా జాతిని తీవ్రంగా అవమానించిందని మండిపడ్డారు. పటాన్ చెరు గడ్డ మీద ఈసారి ఎన్నికల్లో ఆత్మగౌరవానికి, అహంకారానికి మధ్య పోటీ జరగనుందని వివరించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే 'గుడ్ మార్నింగ్ పటాన్ చెరు' కార్యక్రమాన్ని మొదలుపెట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేగా గెలిస్తే చేసే అభివృద్ధిని వివరిస్తూ ఐదు హామీలతో పోస్టర్ ను విడుదల చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి అవకాశాల కల్పన, పర్యావరణ పరిరక్షణ, స్థానిక పాలనలో ప్రజల భాగస్వామ్యం అనే అంశాలకు ప్రాధాన్యమిస్తానన్నారు. ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపించాలని నీలం మధు ముదిరాజ్ కోరారు. అనంతరం నీలం మధు పాదయాత్ర కొత్తపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి. 'మీ కొడుకు మీ ఇంటి గుమ్మంలో' అనే నినాదంతో పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయింపులో 'హరి వర్ధన్ రెడ్డికి' తీవ్ర అన్యాయం

- గాంధీ భవన్ ముందు ధర్నాకు దిగిన "మేడ్చల్ కాంగ్రెస్ శ్రేణులు"
- ధర్నాకు దిగిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పిలిపించుకుని మాట్లాడిన కాంగ్రెస్ పెద్దలు

2



## అభివృద్ధికి నమూనా మనతెలంగాణ

- ఆగం కావద్దు .. సంక్షేమం మరవద్దు.
- అభివృద్ధి చేశా.. మళ్ళీ ఆశీర్వదించండి.
- బైర్ఖాన్ పల్లి ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్.

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ ఆచరిస్తున్నదిదేశం అనుసరిస్తున్నది'' అన్నమాట అక్షర సత్యమని, దేశంలోనే అభివృద్ధికి మన తెలంగాణ ఒక నమూనాగా మారిందని షాద్ నగర్ ఎమ్మెల్యే ,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం షాద్ నగర్

..మిగతా |2| లో





# అభివృద్ధికి నమూనా మనతెలంగాణ

- ఆగం కావద్దు ... సంక్షేమం మరవద్దు.
- అభివృద్ధి చేశా ... మళ్ళీ ఆశీర్వదించండి.
- బైర్ఖాన్ పల్లి ఎన్నికలప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్.

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ ఆచరిస్తున్నదిదేశం అనుసరిస్తున్నది'' అన్నమాట అక్షర సత్యమని, దేశంలోనే అభివృద్ధికి మన తెలంగాణ ఒక నమూనాగా మారిందని షాద్ నగర్ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని బైర్ఖాన్ పల్లి గ్రామంలోని లక్ష్మి నర్సింహాస్వామి ఆలయంలో,దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.గ్రామంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు.అనంతరం



గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ లు చెప్పే మాటలను నమ్మి ఆగం కావద్దని, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమంను మరువద్దని అన్నారు. తెలంగాణ వస్తే నక్షలైట్ల రాజ్యం వస్తుందని, తెలంగాణ వారికి పాలించడం చేతకాదు అని ఇలా ఎన్నో అసత్యప్రచారాలు చేసిన సాధించుకున్న తెలంగాణను అందరు అబ్బురుపడేలా అభివృద్ధి చేసుకున్నామన్నారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసే ముఖ్యమంత్రి కేసీఆర్ ని, అలాగే ఆయన సహకారంతో నియోజకవర్గం ను అభివృద్ధి చేసిన తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మండలపార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి ,నాయకులు జగదీశ్వర్ గౌడ్, లక్ష్మినారాయణ గౌడ్,రాంబల్ నాయక్, యాదగిరిరావు,సజ్జల విశ్వనాథం,పల్లె నర్సింగ్ రావు,వెంకన్నయాదవ్, వేణుగోపాలాచారి,ద్రోణాచారి, జమాల్ ఖాన్,జగన్ రెడ్డి,తిరుమల్ రెడ్డిశ్రీనివాస్,తోట వెంకటేష్,ప్రేమ్ కుమార్ గౌడ్,సాజిద్ ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.




# మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయింపులో 'హరి వర్ధన్ రెడ్డికి' తీవ్ర అన్యాయం

- గాంధీ భవన్ ముందు ధర్నాకు దిగిన "మేడ్చల్ కాంగ్రెస్ శ్రేణులు"
- ధర్నాకు దిగిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పిలిపించుకుని మాట్లాడిన కాంగ్రెస్ పెద్దలు

**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ నాయకుడు హరివర్ధన్ రెడ్డికి టికెట్ రాకపోవడంతో స్థానిక కాంగ్రెస్ శ్రేణులు గాంధీ భవన్ ముందు ధర్నా నిర్వహించారు. సమస్య తీవ్రతను అధిష్టానం గుర్తించిందని,ఖచ్చితంగా హరి వర్ధన్ రెడ్డికి న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని కాంగ్రెస్ పెద్దలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే,స్క్రీనింగ్ కమిటీ సభ్యులు శ్రీమతి దీప్ దాస్ మున్షీ హామీ ఇచ్చారు. మాణిక్ రావు ఠాక్రేను కలిసిన అనంతరం నాయకులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ

**సునీల్ కొనుగోలు చేసిన సర్వే రిపోర్ట్ లు ఎటుపోయాయి?**

సర్వేల ఆధారంగా పొన్నాల లక్ష్మయ్య టికెట్ ఇవ్వలేదని చెప్పారు కదా? మరి ఏ సర్వే లలో జంగయ్య యాదవ్, హరి వర్ధన్ రెడ్డి కంటే బెటర్ గా ఉన్నారు, హరి వర్ధన్ రెడ్డి కంటే జంగయ్య యాదవ్ సర్వేలలో ముందుంటే మా భుజాలపై వేసుకుని గెలిపిస్తాము, కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలను బయట పెట్టాలని,నియోజకవర్గంలో ఇటీవల చేరికలు కూడా కనీసం సమాచారం కూడా లేకుండా ఎందుకు చేయాల్సి వచ్చింది?వలస నాయకులకు ఇచ్చే ప్రాధాన్యత కూడా మాకు ఇవ్వరా?మైనంపల్లి హనుమంతరావు దొరను చేర్చుకుని బి సి బిడ్డకు అన్యాయం చేస్తుంటే బి సి నాయకులందరూ ఎటు పోయారు?తన సొంత పార్లమెంటు నియోజకవర్గం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఒక జిల్లా అధ్యక్షుడు, ఉప్పల్ లో ఇద్దరు సీనియర్ నాయకులు రాజీనామాలు ప్రకటిస్తే ఇంతవరకూ ఎందుకు పలకరించలేదు? రాష్ట్ర నాయకత్వ తీరు ఇలాగే కొనసాగితే నిజమైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెరమరుగు కావడం ఖాయం అని ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం ఆత్మ విమర్శ చేసుకుని సర్వేల ఆధారంగా గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కేటాయిస్తేనే నిజమైన కాంగ్రెస్ వాదులు మనుగడ కొనసాగిస్తారు అని అన్నారు.ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో బి సి బిడ్డలకు 2 సీట్లు ఇస్తామన్న సిద్దాంతం ఒక్క మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గానికేనా? నల్గొండ, ఖమ్మం,తదితర చోట్ల అది వర్తించదా? అలాంటప్పుడు మల్కాజ్ గిరి లో బి సి బిడ్డను ఎందుకు తరిమేశారు?వీటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర నాయకత్వానిది కాదా? అని రాష్ట్ర నాయకత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ధర్నాలు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆకుతోట గీతారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామీణ వ్యవసాయ కూలీలకు కూలి బంద్

**50 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కూలికి 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి.**



**మేడిపల్లి,విశాలభారతి:**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగినటువంటి బికేఎంయు మండల జనరల్ బాడీ సమావేశానికి అధ్యక్షతన వహించిన భూతం ఐలయ్య ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి శంకర్ జిల్లా అధ్యక్షులు రాములు గౌడ్, మేడిపల్లి మండల సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామీణ వ్యవసాయ కూలీల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కూలి బందు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వ్యవసాయ కూలీలకు చేతినిండా పని లేక కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుత న్నారని అన్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు గాలికి వదిలేయడం వలన వ్యవసాయ కూలీలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో పేద కూలీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు తీసుకు వచ్చిన ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకాలను నిర్వీర్యం చేస్తున్నారని.

జాబ్ కార్డు కలిగిన కూలీలకు చేతినిండా పని కల్పించాలని మరియు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కూలీ రేట్లు పెంచాలని ఉపాధి హామీ పని దినాలను పెంచాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యవసాయ కూలీకి 5 వేలురూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జిల్లా మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు J. లక్ష్మి బికేఎంయు మండల కార్యదర్శి మహాలక్ష్మి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, సిపిఐ పార్టీ నాయకులు మాచర్ల కనకయ్య బొమ్మలపల్లి వెంకటేష్ యాదవ్, మామిళ్ల చంద్రయ్య, జయమ్మ, ముత్తమ్మ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# శబరిమల మహా పాదయాత్ర ప్రారంభం

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా**



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ముత్యం రెడ్డి నిర్మిస్తున్న దివ్య జ్యోతి ఆడియోస్ అండ్ వీడియో యూట్యూబ్ ఛానల్ వారి జై శ్రీ రామ్ శబరిమళ మహా పాదయాత్రను సోమవారం ఉదయం నానక్ రాంగూడ రంగనాథ స్వామి ఆలయం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమరయ్యెట్టి సాయిబాబా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వాములందరికి శాలువాతో సత్కారించి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో దివ్యజ్యోతి నిర్మాత ముత్యం రెడ్డి గురు స్వామి, గురుస్వాములు,సన్నిధానం స్వాములు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రిని కలిసిన డి ఎస్ రెడ్డి

**ముషీరాబాద్,విశాల భారతి:** గంగపుత్రుల ఆత్మీయ సమ్మేలానికి వచ్చిన కేంద్ర మంత్రి సాద్వి నిరంజన్ జ్యోతిని ముషీరాబాద్ అసెంబ్లీకి చెందిన బిజెపి సీనియర్ నాయకులు డి ఎస్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందించి మాట్లాడారు. నియోజకవర్గంలో బిజెపి బలోపేతం, బిజెపి గెలుపు కోసం చేస్తున్న కృషిని కేంద్రమంత్రికి వివరించారు. ఆమె సూచనలు దిశ నిర్దేశంతో మరింత ముందుకు వెళ్తామని డి ఎస్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి గెలిఫే లక్ష్యంగా బూతు స్థాయి నుండి గట్టిగా పనిచేస్తామని తెలిపారు. బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ పద్మజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
మంగళవారం,
17 అక్టోబర్ 2023
హైదరాబాద్




## శ్రీ విఘ్నేశ్వర కార్ స్పాను ప్రారంభించిన

# మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ప్రగతి నగర్ కాలనీలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ విఘ్నేశ్వర కార్ స్పా" ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్ కౌడే పోచయ్య, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్ కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మోతె మహేందర్ రెడ్డి, అంజిరెడ్డి లకు మేయర్, కార్పొరేటర్లు, నాయకులు శుభా కాంక్షలు తెలియజేశారు.




## తిరుమల కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను ప్రారంభించిన శ్రీ చిన్న జీయర్ స్వామి

**కార్యక్రమంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి. సినీ నటుడు సుమన్.**


**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడి పల్లి యందు నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను శ్రీ చిన్నజీయర్ స్వామి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి. సినీ నటుడు సుమన్ కలిసి ప్రారంభించి నిర్వా హకులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తూముకుంట్ల ప్రసన్న లక్ష్మి శ్రీధర్ రెడ్డి, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్ తదితరు లు పాల్గొన్నారు.



## ఎన్నికల వేళ భారీగా పట్టుబడుతున్న

# బంగారం,నగదు







**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఎన్నికల నేపథ్యం లో హైదరాబాద్ నగరంలో అనునిత్యం ఎక్కడో చోట భారీగా బంగారం, నగదు పట్టుబడుతూనే ఉంది. తాజాగా మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో 16 కిలోల బంగారం, 23 కిలోల వెండి పట్టుబడగా, మాదాపూర్, గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో భారీగా నగదు పట్టుబడింది. ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో వాహన తనిఖీలలో భాగంగా మాదాపూర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత తనిఖీలు చేపట్టిన మాదాపూర్ జోన్ ఎస్ ఓటీ పోలీసులు మాదాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో రూ.32లక్షల 39వేలు, గచ్చి బౌలి పోలీస్టేషన్ పరిధిలో రూ.10 లక్షల 39 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాజి ప్రెండు ద్విచక్ర వాహనాలు, ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు మాదాపూర్, గచ్చిబౌలి పోలీసులు.

**మియాపూర్ లో**

మియాపూర్ పోలీసుల తనిఖీల్లో భారీగా బంగా రు,వెండి ఆభరణాలను మియాపూర్ పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఎలాంటి పత్రాలు లేకుండా 27 కేజీల బంగారు ఆభర ణాలు, 15కిలోల వెండి ఆభరణాలు తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు పట్టుకున్నారు. బషీర్ బాగ్ లోని ఓ నగల దుకాణం నుండి బంగారు,వెండి ఆభరణాలు తీసుకెళ్తున్నట్లు పట్టుబడ్డ వ్యక్తులు పేర్కొన్నారని పోలీసులు తెలిపారు.

ఇంకో పక్క మియాపూర్ పోలీసుల వహన తని ఖీల్లో 14 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**హస్తం మా నేస్తం అంటున్నా కాలనీ సంక్షేమ సంఘాలు.**



**మేడిపల్లి,విశాలభారతి:** మేడ్చల్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మేడ్చల్ ప్రజలంతా హస్తం మా నేస్తమనే భావనలో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. సోమవారం నాడు బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి లోని తిరుమల మోడోస్ కాలనీ అసోసియేషన్ కు చెందిన కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు, కార్పొరేటర్ పోగుల నరసింహ రెడ్డి సమక్షంలో భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనలో బీఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో విఫలమైందని, మల్లారెడ్డి మాటలు కోటలు దాటిన చేతలు మాత్రం ఫైల్స్ దాటలేదని వాపోయారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ వజ్రెష్ యాదవ్ విజయం ఖాయమని బోడుప్పల్ లోని అన్ని అసోసియేషన్లు కాంగ్రెస్ వెంటే ఉంటాయని హస్తం పేదలందరి నేస్తమనే భావనలో బోడుప్పల్ ప్రజలు ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ లో చేరిన కాలనీవాసు లు తిరుమల మోడోస్ కాలనీ అధ్యక్షులు అమ రేందర్, జనరల్ సెక్రెటరీ వెంకట్ మెదిశెట్టి గుప్త, ఉపాధ్యక్షులు ఓరుగంటి అంజనేయులు గుప్తా,రసూల్ బాషా,నర్సింహా రావు,కృష్ణ మూ ర్తి,హర్షవర్ధన్, గంగాధర్, శ్రీకాంత్, బాలరాజ్, రామకృష్ణ రమణ,శ్యామ్ రావు, నర్సింగ్ రావు, రాములు,ఆంజనేయులు గౌడ్, యమునా రెడ్డి, ప్రేమలత, జయమ్మ, పురుషోత్తం రెడ్డి, గంగాధర్ రెడ్డి. మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్య




దర్శి కొత్త కిషోర్ గౌడ్,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కరదర్శి పొన్నం తరుణ్ గౌడ్,ప్రధాన కా ర్యదర్శి గందే విశ్వం గుప్తా,కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్, తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మైనారిటీ సెల్,నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# రోగరహిత జీవనం యోగాతోనే సాధ్యం

**స్వామీ పరమార్ధ దేవ్**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** తారానగర్ లోని విద్యానికేతన్ స్కూల్ లో పతంజలి యోగ సమితి, భారత్ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత ఇంటిగ్రేటెడ్ యోగ శిబిరాన్ని నిర్వహించారు. పతంజలి యోగ పీఠ్ జాతీయ అధ్యక్షులు పూజ్య డాక్టర్ పరమార్ధ దేవ్ పర్యవేక్షణలో కొన సాగిన ఈ శిబిరంలో శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన యోగ ప్రియులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరార్ధులచే వ్యాయామ, ఆసన, ప్రాణాయామాలు చేయించిన స్వామీజీ పలు ఆరోగ్య నియమాలను సూచించారు. రోగరహిత జీవనం యోగాతోనే సాధ్యమని అన్నారు. రోజువారి జీవితంలో ఆహార, జల, నిద్రా నియమాలు విధిగా పాటించాలని అన్నారు. మనం తీసుకునే ఆహారంలో పాలు, పెరుగు, వెన్న, నెయ్యి, ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు చేర్చాలని సూచించారు. భారతీయ జీవన విదానం, రిషి పరంపర విశ్వ వ్యాప్త ప్రాచుర్యం పొందడం శుభసూచకమని అన్నారు. పూర్వీకుల ఆచార వ్యవహారాలు పూర్తిస్థాయిలో తిరిగి వాడుకలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఇంట్లో రోజు తప్పనిసరిగా యోగా, హోమం చేయాలని సూచించారు. అనేక రోగాలకు ప్రాణాయామమే దివ్య ఔషదమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ స్వాబిమాన్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదర్ జీ గారు, సంఘటన మంత్రి నందనం కృపాకర్ గారు, ఉపాధ్యక్షులు శివకుమార్ గారు, పతంజలి యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు శివుడు గారు, హైదరాబాద్ వెస్ట్ అధ్యక్షులు విఠల్ గారు, యోగ ప్రచారకులు అశోక్ ఆర్య, రామ ముని, హైదరాబాద్ వెస్ట్ జిల్లా బి ఎస్ టి ఉపాధ్యక్షులు నూనె సురేందర్, యువ భారత్ అధ్యక్షులు పుట్ట వినయ కుమార్ గౌడ్ పతాంజలి యోగ సమితి ప్రతినిధులు ధీరజ్ సింగ్, తరిగొప్పుల స్వేత, జగన్నాథం, వెంకటేశ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ఆహార పదార్థాల వృథా చెయ్యొద్దు

- ఓయూ రిజిస్ట్రార్ ప్రో.లక్ష్మి నారాయణ
- ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

**సికింద్రాబాద్,విశాలభారతి:** ప్రతి ఒక్కరు ఆహార పదార్థాలు వృథా చేయడం మానుకోవాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రో.పప్పుల.లక్ష్మి నారాయణ అన్నారు. సోమవారం టెక్నాలజీ కళశాల డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కళశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన జాతీయ ఆహార దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా 20% మందికి ఆహారం లేదని మరొక 20 % మందికి పౌష్టికాహారం లేక అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు అన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అట్టి ఆహారాన్ని వృథా చేయరాదని సూచించారు. ఈ సంవత్సరం నీటి వృథా చేయరాదు అనే నినాదంతో ముందుకు పోవడం హర్షణీయం అన్నారు. ఓయూ ఫుడ్ టెక్నాలజీ విభాగం కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ సైంటిస్టు డా.ఎన్.దినేష్, కళశాల ప్రిన్సిపాల్ ప్రో.సాయిలు, ప్రో.వివి. బస్వరావు,ప్రో.హాయవదన, ప్రో.శ్రీను నాయక్, ప్రో.రమేష్ కుమార్, డా.వెల్లంకి భాస్కర్, డా.పరశురాం, రేణు, షకీరా,ఉద్యోగులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.







# గీతంలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరైన ఇక్రిశాట్ మేనేజర్
- ఆత్మీయ అతిథిగా వ్యవసాయ పరిశ్రమవేత్త

**పటాన్ చెరువిశాలభారతి:** గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎఫ్ఎస్టీ) విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. నీరు జీవితం, నీరు ఆహారం, ఎవరినీ వదిలిపెట్టవద్దు అనే ఇతివృత్తంలో ఈ ఏడాది వేడులకు నిర్వహించాలన్న ఐక్యరాజ్య సమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏవో) పిలుపులో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. నీటి ఒత్తిడి ఉన్న దేశాలలో 2.4 బిలియన్ల ప్రజలు, జల, ఆహార వ్యవస్థలపై ఆధారపడిన 600 మిలియన్ల మంది వ్యక్తులు ఎదుర్కొంటున్న సవాళ్లపై దృష్టి సారించారు. ఇక్రిశాట్ లోని నేల సారవంతం, నీటి నిర్వహణ మేనేజర్ డాక్టర్ పుష్పజీత్ చౌదరి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయం కోసం నేల, నీటి నిర్వహణ అనే



అంశంపై ఉపన్యసించారు. స్థిరమైన నీటి నిర్వహణ ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, సహకార నీటి భాగస్వామ్యం, సమాజంలోని అందరూ పాల్గొనడం, శిక్షణ, అవగాహన అవసరమన్నారు. మనదేశంలోని ఉత్తర మైదానాలలో భూగర్భ జలాల పునరుద్ధరణకు, నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు చిరుధాన్యాల (మిల్లెట్ల) సాగు ఎలా దోహదపడుతుందో ఓ అధ్యయనాన్ని ఉటంకిస్తూ డాక్టర్ చౌదరి వివరించారు. తన కుమారుడితో కలిసి వ్యవసాయ పారిశ్రామికవేత్తగా రాణిస్తున్న బి.జయలక్ష్మి ఆహారోత్పత్తిలో వైవిధ్యత ఆవశ్యకతను వెలుగులోకి తెచ్చారు. ఈ భూమండలం మీదున్న అర మిలియన్ వృక్షజాతులలో కేవలం 30 వేలు మాత్రమే ఆహారం అందిస్తున్నాయని, అందులో కేవలం నాలుగు పంటలుమొక్కజొన్న, గోధుమ, వరి, సోయా పంటలు 60 శాతం ఆహార అవసరాలను తీరుస్తున్నాయని చెప్పారు. కేవలం ఆ నాలుగింటిపై ఆధారపడకుండా వినియోగంలో లేని వృక్ష జాతులను వెలుగులోకి తేవాల్సిన ఆశ్యకతను ఆమె వివరించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్త్రాత్రి కె.నగేష పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ఎఫ్ఎస్టీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఉమామహేశ్వరి కోడి స్వాగతోపన్యాసం చేసి, అతిథులను సత్కరించారు. కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ పరుల్ థాపర్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఆ తరువాత అతిథులతో కలిసి అధ్యాపకులు, విద్యార్థులు గీతం ప్రాంగణంలో మలబారు వేప మొక్కలను నాటారు.



# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరువిశాలభారతి :** తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి కృప కాలనీ, భవానీపురం కాలనీ, నారాయణరెడ్డి కాలనీ, ప్రణీత్ ప్రణవ్ కౌంటీ కాలనీలలో ఆయన పర్యటించి కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. కాలనీల ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్ మున్నా, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రటరీ మహేష్, నాయకులు ప్రకాష్, మురళి, శంకర్, విజయ్, ఈశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, భిక్షపతి, మల్లేష్, చుక్క రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# టీ కాంగ్రెస్ లీడర్లు బెంగళూరు నేతలకు బానిసలు

- బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల దిమ్మ తిరిగింది..
- ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

**విశాల భారతి, ఎల్బీ నగర్:** టీకాంగ్రెస్‌లీడర్లు బెంగళూరు నేతలకు బానిసలుగా తయారయ్యారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ పూర్తిగా బ్రష్టు పట్టిందని, నాడు ఢిల్లీకి గులాములుగా చెలామణి అయితే నేడు బెంగళూరు బానిసలయ్యారన్నారు. సోమవారం నియోజకవర్గంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో ప్రతిపక్షాల దిమ్మ తిరిగిందన్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకుంటూ 'రేటెంత రెడ్డి' గా మారాడని ఎద్దేవా చేశారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని తెలిపారు. బీఆర్ఎస్‌పార్టీ తిరస్కరించిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. టికెట్లు అమ్ముకుని బీఫామ్‌లు ఇవ్వడం దుర్మార్గమన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టడమే లక్ష్యంగా బీఆర్ఎస్‌అడుగులేస్తోందన్నారు. మరోసారి అధికారంలోకి రావడమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. గత ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని సుధీర్‌రెడ్డి అన్నారు. 2014లో మేనిఫెస్టోను ముందుగానే రిలీజ్‌చేసిన గులాబీ పార్టీ 2018లో మాత్రం ఎన్నికలకు మూడురోజుల ముందే రిలీజ్‌చేసిందన్నారు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికలకు 45 రోజుల ముందే మేనిఫెస్టోను ప్రకటించామన్నారు. ఆసరా పింఛన్‌రూ. 5వేలు, దివ్యాంగుల పింఛను రూ.6వేలకు పెంచుతున్నట్లు కేసీఆర్ ప్రకటించారని సుధీర్‌రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రైతు బీమా తరహాలో కేసీఆర్ బీమా అమలు చేస్తామన్నారు. ఇందుకు కోసం 'కేసీఆర్ బీమాఇంటింటికీ ధీమా' పథకం తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ. 5 లక్షల బీమాను ఎల్ఐసీ సంస్థ ద్వారా చెల్లిస్తామని తెలిపారు. మహిళల కోసం సరికొత్త 'సౌభాగ్య లక్ష్మి' అనే కొత్త పథకాన్ని కేసీఆర్‌ప్రకటించారన్నారు. మహిళలకు ప్రతి నెలా రూ.3వేలు చొప్పున భృతి చెల్లిస్తామన్నారు. రైతు బంధు మొత్తాన్ని రూ.16వేలకు దశల వారీగా పెంచుతామన్నారు. తొలి ఏడాది రూ.12వేల వరకు పెంచనున్నట్లు తెలిపారు. పవర్‌పాలసీ, అగ్రికల్చర్ పాలసీ తదితర పాలసీలన్నింటినీ యథాతథంగా కొనసాగిస్తామన్నారు. పెరుగుతున్న గ్యాస్ ధరల నుంచి పేదలకు ఉపశమనం కల్పించేందుకు అర్హులైన పేద కుటుంబాలకు రూ. 400 లకే సిలిండర్ అందిస్తామని మరో హామీ ఇచ్చారు. ఇక అక్రిడేషన్ ఉన్న ప్రతి జర్నలిస్టుకు రూ.400కే గ్యాస్ సిలిండర్ అందించనున్నట్లు ప్రకటించారు. ఉద్యోగుల పాత పింఛన్‌విధానం అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని కేసీఆర్ ప్రకటించారన్నారు. ఆ నివేదిక ఆధారంగా ఉద్యోగుల పెన్షన్‌పై నిర్ణయం తీసుకుంటామని కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్‌రెడ్డి, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు ముద్రబోయిన శ్రీనివాసరావు, కొప్పుల విఠల్ రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, సాగర్ రెడ్డి, పద్మ శ్రీనివాస్ నాయక్, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, భవాని ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# జిల్లా నోడల్ అధికారులు తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలి



**మేడ్చల్, విశాలభారతి:** మల్కాజిగిరి జిల్లాలోని నోడల్ అధికారులు ప్రతి ఒక్కరూ తమకు విధులను ఎంతో బాధ్యతాయుతంజగా నిర్వర్తించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని స్వీప్, ఫిర్యాదులు, ఎన్నికల ఖర్చులు, ఎన్ఐసీ, ఎంసీఎంసీ, ఎంసీసీ నోడల్ అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల సమయంలో ఇప్పటి వరకు వచ్చిన ఫిర్యాదుల విషయమై లా ఆఫీసర్ చంద్రావతిని అడిగి తెలుసుకొన్నారు. ఏ రోజు వచ్చిన ఫిర్యాదులపై అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ సూచించారు. దీంతో పాటు జిల్లా వ్యాప్తంగా స్వీప్కు సంబంధించి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణితో మాట్లాడుతూ జిల్లాలో స్వీప్కు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలపై కలెక్టర్ గౌతమ్ వివరాలను అడిగి తెలుసకొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని యువత ఓటు వేసేలా చూడాలన్నారు. దీంతో పాటు ఓటు హక్కు గురించి యువతీ యువకులకు తెలియజేయాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేకంగా ప్రచారం నిర్వహించాల్సిందిగా పేర్కొన్నారు. ఓటు ఎంతో విలువైందని దాని ప్రాముఖ్యతను తెలియజేసి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాల్సిందిగా కలెక్టర్ గౌతమ్ సూచించారు. ఈ విషయంలో ఓటింగ్ శాతం పెరిగేందుకు అనుసరించాల్సిన విధానాలను, సలహాలు, సూచనలు కలెక్టర్ ఈ సమావేశంలో వివరించారు. ఓటు విలువ (ఎథిక్స్) ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని డబ్బులకు ఓటును అమ్ముకోవద్దని ప్రజలకు తెలియజెప్పాలని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్ఐసీ ఆధ్వర్యంలో చేపట్టే విధివిధానాలపై ఇప్పటి వరకు వారు చేసిన పనులపై కలెక్టర్ సంబంధిత నోడల్ అధికారులు సహాసిని, భానుప్రకాశ్ రెడ్డి లను అడిగి తెలుసుకొని అవసరమైన సూచనలు చేశారు. అలాగే ఎంసీఎంసీ ఆధ్వర్యంలో మీడియా మానిటరింగ్ కమిటీ ఇప్పటి వరకు చేపట్టిన అంశాలపై డీపీఆర్వోను అడిగి తెలుసుకొన్నారు. మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్ టీమ్స్ పనితీరుపై విధులు ఎలా నిర్వహిస్తున్నారు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టారు తదితర వివరాలను డీడబ్ల్యుఓ కృష్ణారెడ్డిని కలెక్టర్ గౌతమ్ అడిగి తెలుసుకొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలకు సంబంధించి ఖర్చులపై తీసుకొన చర్యలు గురించి డీసీవో శ్రీనివాసమూర్తి ద్వారా సంబంధిత వివరాలు తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని కలెక్టర్ గౌతమ్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు పద్మజారాణి, చంద్రావతి, శ్రీనివాసమూర్తి, కృష్ణారెడ్డి, కిరణ్కుమార్, సుహాసిని, భానుప్రకాశ్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాల్కొండ నియోజకవర్గంలో 3 లక్షల 50 వేలు సీజ్

**బాల్కొండ,విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్,వేల్పూర్ మండలం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా మోర్తాడ్ మండలం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో ఓ కారులో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ.2లక్షల 50వేల నగదును మోర్తాడ్ పోలీస్ సిబ్బంది సీజ్ చేశారు.అలాగే వేల్పూర్ మండలం పడిగల్ X రోడ్డ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా జగిత్యాల పట్టణానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ




.1లక్ష నగదును వేల్పూర్ పోలీసులు పంచనామా చేసి సీజ్ చేశారు. కార్యక్రమంలో మోర్తాడ్ ఎస్సై అనిల్ రెడ్డి,వేల్పూర్ ఎస్సై వినయ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గడపకు సంక్షేమం.. ప్రతి గ్రామంలో అభివృద్ధి

- సబ్బండ వర్గాల సంక్షేమం కోసం జిఎంఆర్ నవరత్నాలు
- పేదలు, రైతులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరువిశాలభారతి :** కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీకి ఘన విజయం అందించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు..అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టోకి అనుబంధంగా నవరత్నాల పేరుతో 9 అద్భుతమైన పథకాలను నియోజకవర్గ ప్రజలకు అందించబోతున్నట్లు తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలతో కలిసి మాట్లాడారు.

సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన పార్టీ మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించబోతున్నట్లు తెలిపారు. ప్రధానంగా మహిళలు, రైతులు, పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 55 గ్రామపంచాయతీలు, మున్సిపల్ కేంద్రాలు, జిహెచ్ఎంసి డివిజన్లకు అంబులెన్సులు, ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం. ప్రతి మండలానికి స్టేడియం, కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా ప్రతి వర్గానికి ఫంక్షన్ హాల్ నిర్మాణం, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే ఒక లక్ష 25 వేల రూపాయలతో పాటు పట్టు చీర పంపిణీ, నిరుద్యోగ యువతీ యువకులకు పోటీ పరీక్షల కోసం ఉచిత శిక్షణా కేంద్రం, గుమ్మడిదల, అమీన్ పూర్ మండలాల పరిధిలో నూతన జూనియర్ కళాశాలల ఏర్పాటు, గుమ్మడిదల మండల రైతుల కోసం ఆధునిక వసతులతో గోదాము నిర్మాణం. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల కమ్యూనిటీల కోసం 15 ఎకరాల విస్తీర్ణంలో మూడు వైకుంఠధామాల నిర్మాణం చేపడతామని ప్రకటించారు. వీటితో పాటు నియోజకవర్గ పరిధిలోని లారీ మరియు ఆటో డ్రైవర్లకు, ఫోటోగ్రాఫర్లకు 15 లక్షల రూపాయల విలువైన హెల్త్ ఇన్సూరెన్స్ అందించనున్నమని తెలిపారు. శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలు మాట్లాడుతూ..ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ అద్భుతమైన మేనిఫెస్టోను రూపొందించారని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బిఆర్ఎస్ మేనిఫెస్టో, జిఎంఆర్ నవరత్నాల బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.






# విద్యార్థి,నిరుద్యోగులారా గ్రామాలకు తరలిండి

**రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించండి.**

**ఏఐఎస్ఎఫ్**

**సికింద్రాబాద్,విశాలభారతి:** ఆదివారం విడుదల చేసిన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో లో మళ్లీ విద్యార్థి, నిరుద్యోగులను, సకల తెలంగాణ ప్రజలను మోసం చేసే విధంగా ఉంది కాబట్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని ఎఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ లైబ్రరీ వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు, నిరుద్యోగులు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రతులను సోమవారం చింపేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గ్యార నరేష్ ఓయూ కార్యదర్శి నెల్లి సత్య, ఓయూ అధ్యక్షులు ఇరిగి లెనిన్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ గత తొమ్మిది సంవత్సరాలుగా అనేక విద్యార్థి, నిరుద్యోగ మరియు ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అవలంబించిందని కాబట్టి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని అన్నారు. అదేవిధంగా ఉద్యోగ నోటిఫికేషన్ లను సరైన సమయంలో ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్లను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమవ్వడం, పరీక్షలను వాయిదా వేయడం కారణంగా అనేకమంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. మొన్న ఆత్మహత్య చేసుకున్న ప్రవళిక కూడా నిరుద్యోగ సమస్యతోనే మరణించిందని కానీ అధికార బిఆర్ఎస్ పార్టీ, వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ గారు అమ్మాయి గ్రూప్స్ కి అప్లై చేయలేదని ప్రేమ వ్యవహారంతోనే ఆత్మహత్య చేసుకుందని నిజాలు తెలియకుండానే తీర్పులిస్తున్నాడని కానీ ఆ అమ్మాయి టీఎస్పీఎస్సీ ఇచ్చిన అన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు అప్లై చేసుకున్నది దానికి రుజువుగా అన్ని అప్లికేషన్ పత్రాలు మరియు గ్రూప్ 4 ఎగ్జామ్ రాసినట్టుగా హాల్ టికెట్ కూడా ఉన్నది. నిరుద్యోగ సమస్యను తప్పుదోవ పట్టించడానికి మంత్రి కేటీఆర్ ఇలా మాట్లాడుతున్నాడని అన్నారు. ప్రేమ వ్యవహారంతోనే ప్రవళిక అనే అమ్మాయి సూసైడ్ చేసుకున్నదని తీర్పులిస్తున్న కేటీఆర్ గారు టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 1, జూనియర్ లెక్చరర్, ఏఈ ఏఈఈ ఎగ్జామ్ పేపర్ లీకులను కారణమైన వ్యక్తులను ఇప్పటివరకు ఎందుకు తేల్చలేదని వారు ప్రశ్నించారు. విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మంత్రి కేటీఆర్ చేస్తున్నారని రాబోయే ఎన్నికలలో విద్యార్థులు నిరుద్యోగులు గ్రామాలకు తరలి ప్రజలను చైతన్యం పరిచి టిఆర్ఎస్ పార్టీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రఘు, కళ్యాణ్, భగత్, రాజు, రాధాకృష్ణ, రాఘవేందర్, ప్రసాద్, లింగస్వామి, అనిల్, చాలామంది విద్యార్థులు నిరుద్యోగులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డికి బి.ఫామ్ ఇవ్వడంతో బిఆర్ఎస్ కార్యకర్తలు ఆనందోత్సాహం

**శామీర్ పేట్, విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో మల్లారెడ్డికి బీఫామ్ టికెట్ ఇవ్వడంతో బిఆర్ఎస్ కార్యకర్తలు ఆనందోత్సాహం లో బాణాసంచా పటాకులు కాల్చి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. మల్లారెడ్డిని గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిగా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని శామీర్ పేట్ మండల పార్టీ అధ్యక్షుడు విలాసాగరం సుదర్శన్ తన వార్డు మెంబర్లతో నాయకులతో కార్యకర్తలతో మల్లారెడ్డిన్ని గెలిపించటం కాయమని ధీమా వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నవీన్ శ్రీకాంత్ బాబు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దుష్ప్రచారం చేసి కబ్జాకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలి

**పాశం మల్లేష్**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 63/36 లో పాశం మల్లేష్, బయ్యన్నగూడలో నివాసం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి బోడుప్పల్లో గ్రామపంచాయతీలో మామయ్య సఫాయి వర్కర్ గా పనిచేసేవాడు అప్పుటీ గ్రామ సర్పంచ్ తోటకూర సాలయ్య గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలమును 300 గజాలు స్థలము... ప్లాట్ నెంబర్ 03 సర్వేనెంబర్ 63/ 36, గుడిసె వేసుకోమని ఇచ్చినారు,అట్టి స్థలాన్ని మా మామయ్య,మా కుమారుడు పాశం సంతోష్ కుమార్ కు తాత,మనవడికి గిఫ్ట్ గా 2017 సంవత్సరంలో ఇచ్చాడు. ఈ ప్లాటు మల్లాపూర్ మెయిన్ రోడ్డుకు ఉన్నదున ,దీనిపై కన్నువేసిన సాయిని అమృతం ,మహాలింగం వీరిద్దరూ నాపై దుష్ప్రచారం చేస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారు.వారి పైన పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చినాము ఈ విషయంలో నాకు



తగిన న్యాయం జరగాలని కబ్జాకు యత్నిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని పాశం మల్లేష్ డిమాండ్ చేశారు.మేడిపల్లి మండల తహసిల్దార్ కి ఫిర్యాదు చేసినాము, ప్రభుత్వ భూమి కావున అప్పటి బోడుప్పల్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇచ్చిన భూమిని మాకు చెందాలని జీవో నెంబర్ 84, క్రింద అక్టోబర్ 04,2023 న అప్లికేషన్ పెట్టుకున్నాను,మా పై దుష్ప్రచారం చేసి దౌర్జన్యం చేస్తున్నారు వారిని కఠినంగా శిక్షించాలని తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో రూ.4.92 కోట్ల పైచిలుకు నగదు సీజ్

- **బంగారం, డైమండ్, ఆభరణాలు రూ.3 కోట్ల పైచిలుకు సీజ్,**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్,**

**మేడ్చల్, విశాలభారతి:** ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా నగదు, మద్యం తరలింపుపై నిరంతరం పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేకంగా నిఘా కొనసాగుతుందని ఈ విషయంలో పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారనివ్ కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ. జిల్లా పరిధిలో ఎన్నికల విధి నిర్వహణలో పోలీసులు, ఎన్నికల అధికారులు నిరంతరం పని చేస్తున్నారని పేర్కొ



న్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ పలు చోట్ల చెక్పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల తనిఖీల్లో భాగంగా రూ. 4,92,85,390 నగదు, రూ.3,04,66, 728 విలువైన బంగారు, డైమండ్ ఇతర ఆభరణాలతో పాటు ఎక్సైజ్ శాఖ వారు 7,049 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకొని 179 కేసు నమోదు చేసి 136 మందిని అరెస్టు చేసినట్లు కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లరాదని ఒకవేళ తీసుకువెలితే సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని లేని పక్షంలో నగదును సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తరలించరాదని ఈ విషయంలో అధికారులకు సహకరించాలని కలెక్టర్ గౌతమ్ విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధి శూన్యం



- **కాంగ్రెస్ మేనిఫెస్టో కాపీ కొట్టిన బిఆర్ఎస్**
- **ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి**
- **ఎఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి**

**విశాల భారతి అమనగల్లు :** బిఆర్ఎస్ అవినీతి, అరాచక పాలనకు ప్రజలు ఈ ఎన్నికల్లో చరమగీతం పాడబోతున్నారని, ప్రజాస్వామ్య పరిపాలన కాంగ్రెస్తోనే సాధ్యమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమనగల్లు మండల పరిధిలోని మాలెపల్లి, పోలేపల్లి గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పథకాల పేరిట మోసం చేస్తున్నాడని, కసిరెడ్డి నారాయణ రెడ్డి వంశీచంద్ రెడ్డి లు గడప గడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. రాబోయ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెసు బ్రహ్మరథం పట్టబోతున్నారని. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కాంగ్రెస్ కాపీ కోటిందని ఎద్దేవా చేశారు. మాజీ జెడ్పిటిసి సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల అధ్యక్షుడు జగన్, పట్టణ అధ్యక్షుడు మనాయ్య, రమణారెడ్డి, కృష్ణ నాయక్, వస్పూల శ్రీశైలం, శ్రీకాంత్, ఫరీద్, అవ్వారి శివలింగం, గాజుల శీను, విజయ్ రాథోడ్,నాజర్, సురేష్ ,రవి తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి వేములను పరామర్శించిన మంత్రి పట్నం మహేందర్ రెడ్డి

**బాల్కొండ,విశాలభారతి:** రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తల్లి మంజులమ్మ ఇటీవల మృతి చెందగా సోమవారం నిజామాబాద్ జిల్లా వేల్పూర్ లోని మంత్రి వేముల నివాసంలో రాష్ట్ర గనులు, భూగర్భవనరులు సమాచార శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి,రాష్ట్ర సాహిత్య అకాడెమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, తదితరులు,బంధు మిత్రులు,శ్రేయోభి లాషులు పరామర్శించారు.ఈ సంద ర్భంగా మంజులమ్మ చిత్రపటానికి వారు పుష్పాంజలి ఘటించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రికి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.